**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 231 | volume: 1, Issue: 231 | శనివారం 21 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## కేసీఆర్‌పై గృహనిర్బంధం ఆరోపణ



**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడానికి కుటుంబ అంతర్గత కారణాలే ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారని పేర్కొన్నారు. హిల్ట్ విధానం, భూబదలాయింపుల అంశాలపై తాను సవాలు విసిరానని, ఏ సంస్థతోనైనా విచారణకు సిద్ధమని ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే హిల్ట్ విధానం ద్వారా లక్షల కోట్ల అవినీతి జరిగిందన్న ఆరోపణలు సరైనవి కావని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా సీఎం వివరాలు వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం రూ. 3.47 లక్షల కోట్ల అప్పులు తీసుకున్నామని తెలిపారు. అందులో ఎక్కువ భాగం గత ప్రభుత్వ అప్పులు తీర్చడానికి వినియోగించామని చెప్పారు. కేవలం రూ. 17 వేల కోట్లు మాత్రమే కొత్తగా వినియోగించామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సక్రమంగా నడిపించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా సీఎం స్పందించారు. చట్టబద్ధంగా విచారణ కొనసాగుతున్నదని, అదే విధంగా ముందుకు వెళ్లినప్పుడే కోర్టులో కేసు నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడం వల్ల విచారణ ఆలస్యమైందని చెప్పారు. ప్రస్తుతం విచారణ వేగంగా సాగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కొట్టివేసినట్లు జరుగుతున్న ప్రచారాన్ని సీఎం ఖండించారు. ఒక కేసు తీర్పును ఆధారంగా తీసుకుని మొత్తం వ్యవహారంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో ఈ కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ పరిస్థితులపై కూడా సీఎం వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయి వృద్ధి రేటుతో పోలిస్తే తెలంగాణ వృద్ధి మెరుగ్గా ఉందని తెలిపారు. ఇటీవల నెలల్లో పన్ను వసూళ్లు కూడా గణనీయంగా పెరిగాయని చెప్పారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ, కొన్ని పార్టీల మధ్య అనుబంధం ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఘటనలపై స్పందించకపోవడం ద్వారా అది స్పష్టమవుతోందని అన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా 'ఆంకాలజీ బ్లాక్' ప్రారంభం




**బృందావనం:** ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో గల రామకృష్ణ మిషన్ సేవాశ్రమంలో నూతనంగా నిర్మించిన 'నంద్ కిషోర్ సోమాలి ఆంకాలజీ బ్లాక్'ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగిస్తూ, దేశాభివృద్ధిలో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆరోగ్యవంతమైన పౌరులు ఉన్నప్పుడే బలమైన మరియు స్వయం సమృద్ధి కలిగిన భారతదేశం సాధ్యమవుతుందని ఆమె ఆకాంక్షించారు. దేశ ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందడం అభివృద్ధిలో కీలక భాగమని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. రామకృష్ణ మిషన్ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై రాష్ట్రపతి ముర్ము ప్రశంసలు కురిపించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం మరియు మానవ కరుణ రెండూ కలిస్తే మానవాళి సంక్షేమం కోసం అద్భుతమైన విజయాలను సాధించవచ్చని రామకృష్ణ మిషన్ నిరూపించిందని ఆమె కొనియాడారు. కేవలం చికిత్స అందించడమే కాకుండా, రోగుల పట్ల సానుభూతితో వ్యవహరించడం ఈ సంస్థ యొక్క గొప్పతనమని ఆమె అభివర్ణించారు. శాస్త్ర సాంకేతికతను మానవతా దృక్పథంతో జోడించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ నూతన ఆంకాలజీ (క్యాన్సర్) విభాగం అందుబాటులోకి రావడం వల్ల ఉత్తరప్రదేశ్ మరియు పరిసర ప్రాంతాల్లోని క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందుతుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణలో అత్యాధునిక మౌలిక సదుపాయాల అవసరం ఎంతో ఉందని, ఈ కొత్త బ్లాక్ ఆ లోటును తీరుస్తుందని ఆమె పేర్కొన్నారు. నిరుపేదలకు కూడా చేరువయ్యేలా రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఈ సేవలు ఎందరికో ప్రాణదానంగా మారుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రాష్ట్రపతి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలో అట్టడుగు వర్గాలకు వైద్య సేవలు అందించడం భగవంతుడికి చేసే సేవతో సమానమని ఆమె అన్నారు. సేవాశ్రమం నిర్వాహకులకు మరియు వైద్య బృందానికి ఆమె శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ నూతన విభాగం అనేక మంది బాధితుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు మరియు రామకృష్ణ మిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆశ్రయించిన యువజంట



**న్యూఢిల్లీ:** ప్రేమ వివాహం కోసం ఇళ్ల నుంచి పారిపోయిన ఓ యువజంట సుప్రీంకోర్టును ఆశ్రయించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బీహార్‌కు చెందిన 19 ఏళ్ల యువతి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 22 ఏళ్ల యువకుడు పరస్పరం ప్రేమించుకుని, కుటుంబ సభ్యుల వ్యతిరేకతను ఎదుర్కొంటూ ఢిల్లీకి చేరుకున్నారు. తమకు పెళ్లి చేసుకునే హక్కు ఉందని, కానీ కుటుంబం నుంచి ప్రాణహాని ఉందని పేర్కొంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ ఘటన ఆధునిక సమాజంలో ప్రేమ వివాహాలపై ఇంకా ఉన్న సామాజిక అడ్డంకులను మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ ఘటనలో ముఖ్యంగా యువతి చేసిన ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. తన తండ్రి, సోదరుడు తమను ఉరి తీస్తామని బెదిరించారని ఆమె వెల్లడించింది. భయంతో ఇద్దరూ తమ ఇళ్ల నుంచి పారిపోయి ఢిల్లీకి వచ్చారని తెలిపింది. ఇక్కడ కూడా తమ భద్రతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, సహాయం చేయాల్సింది పోయి తమను అదుపులోకి తీసుకున్నారని వారు వాపోయారు. దీంతో తమకు ఎక్కడా రక్షణ లభించకపోవడంతో చివరకు సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఢిల్లీ హైకోర్టు ఈ కేసును అదే రోజు పరిగణనలోకి తీసుకుంటుందని నమ్మకం వ్యక్తం చేస్తూ జంటకు భరోసా ఇచ్చింది. అవసరమైతే హైకోర్టు రిజిస్ట్రార్‌కు సమాచారం అందజేస్తామని తెలిపింది. ఒకవేళ హైకోర్టులో న్యాయం లభించకపోతే తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని సూచించింది. ఈ ఘటన ప్రేమ వివాహాలపై కుటుంబ ఒత్తిడి, యువత భద్రత, న్యాయ పరిరక్షణ అవసరంపై మరోసారి చర్చకు దారితీసింది.

## హైదరాబాద్ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త




**న్యూఢిల్లీ:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇంటి అద్దె భత్యం మినహాయింపును 50 శాతానికి పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై నగరాలకే ఈ సౌకర్యం పరిమితమై ఉండగా, తాజాగా హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, పుణే, అహ్మదాబాద్ నగరాలను కూడా ఈ జాబితాలో చేర్చింది. దీంతో ఈ నగరాల్లో పనిచేసే ఉద్యోగులకు గణనీయమైన పన్ను ఉపశమనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు–2026ను నోటిఫై చేసింది. దాదాపు ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న పాత చట్టానికి బదులుగా కొత్త విధానాన్ని తీసుకువస్తోంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చే నిబంధనలను గెజిట్ ద్వారా ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా మొత్తం ఎనిమిది ప్రధాన నగరాల్లో ఉద్యోగులు తమ వేతనంలో 50 శాతం వరకు హెచ్‌ఆర్‌ఏ కింద పన్ను మినహాయింపును పొందగలుగుతారు. అయితే ఈ మినహాయింపును పొందాలంటే కొన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు తాము నివసిస్తున్న ఇంటి యజమానితో ఉన్న సంబంధాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. ఈ వివరాలను ఫారమ్ 124లో నమోదు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పారదర్శకత కోసం ఈ కొత్త నిబంధనను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పార్లమెంటు ఆగస్ట్ 12న కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఈ మార్పులు అమలులోకి వస్తున్నాయి. కొత్త విధానం ద్వారా పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యోగులపై పన్ను భారం తగ్గిస్తూ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం కీలకంగా నిలవనుంది.

## ఇరాన్‌కు భారీ దెబ్బ క్షిపణి దాడిలో కీలక జనరల్ మృతి



**తెహ్రాన్:** ఇజ్రాయెల్, అమెరికాతో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల్లో ఇరాన్‌కు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ దళాలకు చెందిన అధికార ప్రతినిధి జనరల్ అలీ మొహమ్మద్ నైని క్షిపణి దాడిలో మరణించినట్లు ఇరాన్ అధికార మాధ్యమాలు వెల్లడించాయి. శుక్రవారం జరిగిన ఈ ఘటన యుద్ధ ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఇజ్రాయెల్ నిర్వహించిన క్షిపణి దాడిలో నైని ప్రాణాలు కోల్పోయినట్లు ఐఆర్‌జీసీ అధికారికంగా ప్రకటించింది. అమెరికా, ఇజ్రాయెల్‌ను తీవ్రంగా విమర్శిస్తూ తమ జనరల్ వీరమరణం పొందినట్లు పేర్కొంది. ఇప్పటికే ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు కూడా ఇలాంటి దాడుల్లో మరణించినట్లు వెల్లడించింది. ఈ పరిణామం దేశంలో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. యుద్ధాన్ని ఆపే ఆలోచన తమకు లేదని ఇరాన్ స్పష్టం చేసింది. శత్రువు పూర్తిగా అలసిపోయే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఐఆర్‌జీసీ ప్రకటించింది. అవసరమైతే మరింత దాడులు చేస్తామని హెచ్చరించింది. ఈ ప్రకటనతో మధ్యప్రాచ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ సైన్యం వద్ద క్షిపణుల కొరత లేదని, యుద్ధం కొనసాగుతున్నప్పటికీ కొత్త క్షిపణులను తయారు చేస్తున్నామని నైని గతంలో ప్రకటించిన విషయం గుర్తు చేశారు. తమ రక్షణ సామర్థ్యం బలంగా ఉందని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ ప్రకటనలు యుద్ధ తీవ్రతను సూచిస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. యుద్ధ పరిస్థితులు ఎప్పుడు చల్లబడతాయో అన్న అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయంగా ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రాంతీయ భద్రతపై ఈ సంఘటనలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై కేంద్రం ఉక్కుపాదం




**న్యూఢిల్లీ:** ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలను మరింత వేగవంతం చేసింది. దేశవ్యాప్తంగా అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న మరో 300 గ్యాంబ్లింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లను తాజాగా బ్లాక్ చేసింది. దీంతో ఇప్పటివరకు బ్లాక్ చేసిన వాటి మొత్తం సంఖ్య 8,400కు చేరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బ్లాక్ చేసిన ప్లాట్‌ఫామ్‌లలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ యాప్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటి క్యాసినో గేమ్‌లు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. అదనంగా సట్టా, మట్కా నెట్‌వర్క్‌లు, నిజమైన డబ్బుతో ఆడే కార్డ్ గేమ్ యాప్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారులను మోసం చేస్తూ భారీ ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. గత ఏడాది పార్లమెంట్ ఆమోదించిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం కింద ఈ చర్యలు చేపడుతున్నారు. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టం తర్వాతే సుమారు 4,900 వెబ్‌సైట్లు బ్లాక్ చేయడం గమనార్హం. ఈ చట్టం ప్రకారం నిజమైన డబ్బుతో గేమ్‌లు నిర్వహిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించనున్నారు. ఈ–స్పోర్ట్స్, విద్యా, సామాజిక ప్రయోజనాల గేమ్‌లను ప్రోత్సహిస్తూ, బెట్టింగ్, గ్యాంబ్లింగ్ గేమ్‌లను మాత్రమే నియంత్రిస్తోంది. వినియోగదారుల రక్షణ, పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు కొనసాగిస్తోంది.

# గుల్జార్ మస్జిద్ లో ఈటెల జన్మదిన వేడుకలు...



**జమ్మికుంట, మర్చి 20(మనవార్త )**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,మల్కాజ్గీరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా నేడు జమ్మికుంట పట్టణంలోని గుల్జార్ మస్జీద్ లో బిజెపి పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసీరొద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చినారు. ఈ సందర్భంగా నసీరొద్దీన్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుల్జార్ మస్జిద్ మతగురువు మౌలానా మొహమ్మద్ జహీరుల్ ఖాదిరీ గారు ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.

# నూతన ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన

**-ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ పొన్నం అనూప్...**

**ఎల్కతుర్తి మార్చి 20 మన వార్త ప్రతినిధి** ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ పొన్నం అనూప్ అన్నారు. శుక్రవారం దండేపల్లి ఎల్కతుర్తి గ్రామాల్లో



ఇంద్రమ్మ గృహాల లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించిన పొన్నం అనూప్, పేదల సొంతిల్లు కలను నిజం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం గోపాల్పూర్ గ్రామంలో ఇటీవల హార్ట్ ఎటాక్తో మరణించిన కుటుంబాన్ని అలాగే మట్టి గోడ కూలి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం గ్రామీణాభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రానున్న రోజుల్లో మరిన్ని ఇంద్రమ్మ గృహాలు మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ ముప్పు మహేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రమేష్ ఒక రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య బాబురావు ఇంకా ఇంకా కోరే పున్నం చందర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు గోడిశాల నరేష్ గౌడ్ యువజన నాయకులు మండ సుమన్ గౌడ్ శనగరపు సాహూ పంజాల అభిలాష్ ప్రణీత్ గౌడ్ గొడిశాల అర్జున్ గౌడ్ కడారి సురేందర్ మారపాక సందీప్ మణికిరణ్ గౌడ్ అంచనగిరి వెంకటరమణ మైస శ్రీకాంత్ మైస ప్రశాంత్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కొడకండ్ల గ్రామంలో డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ మార్చ్ 20 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం లోని కొడకండ్ల గ్రామంలో సి సి డ్రైనేజ్ (మురుగు కాల్వల) నిర్మాణానికి దాదాపు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేసే డ్రైనేజ్ నిర్మాణానికి, కొండపాక మార్కెట్ కమిటి చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కొబ్బరి కాయలు కొట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, ఎన్నికలో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో కోడకండ్ల గ్రామానికి మరిన్ని నిధులు వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంద్రాతి లక్ష్మీ, ఉప సర్పంచ్ జ్యోతి నర్సింలు, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ మాదాడి మహేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి తుప్పతి అంజి యాదవ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి వైభవంగా జరిపించాలి..



**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**ఇల్లందకుంట,మార్చి 20( మన వార్త ప్రతినిధి):**రాబోయే శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా, వైభవంగా నిర్వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఇల్లందకుంట దేవాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి తర్వాత ప్రాముఖ్యత కలిగిన ఇల్లందకుంట దేవాలయంలో జరిగే శ్రీరామ కళ్యాణం ఎంతో అద్భుతంగా జరుగుతుందని, ఈ వేడుకకు సుమారు లక్ష మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విశ్రాంతి వంటి అన్ని సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని, కార్యక్రమం నిరాటంకంగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రంగా ఉంచుతూ శానిటేషన్పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, వీఐపీలు కూడా హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికతో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందరూ కలిసి పనిచేస్తేనే ఈ శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయని, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్,డీసీపీ,ఏసిపి మాధవి,ఆలయ కమిటీ చైర్మన్ రామారావు, ఇఓ సుధాకర్, తహసీల్దార్,ఎంపీడీఓ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ జావిద్, ఆలయ కమిటీ సభ్యులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం రహదారి చెత్త కుప్ప మయం




**-రాత్రివేళ చెత్త పారింపు..అధికారులు మౌనం...**

**ఇల్లంతకుంట,మార్చి 20 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రం నుంచి అనంతారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి చెత్త కుప్పగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారి ఇరువైపులా మాంసాహార వ్యర్థాలు,ఇతర చెత్తాచెదారాలు పారేస్తుండటం సమస్యను మరింత తీవ్రమం చేస్తోంది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన మన వార్త ప్రతినిధి శుక్రవారం రాత్రి సమయంలో ప్రత్యక్షంగా పరిశీలించగా రహదారి పక్కన చెత్త పారేస్తున్న దృశ్యాలు కనిపించాయి. దుర్వాసనతో అక్కడుగా ప్రయాణించడం కష్టసాధ్యంగా మారినట్లు స్థానికులు తెలిపారు. చికెన్ సెంటర్లు కానీ,మండల ప్రజలు కానీ చెత్తను నియంత్రణ లేకుండా వేయడం వల్ల కుక్కలు,పందులు రహదారి ఇరువైపులా గుంపులుగా తిరుగుతూ వాహనదారులకు ప్రమాదంగా మారుతున్నాయి. అకస్మాత్తుగా వాహనాల ముందుకు రావడంతో ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు హెచ్చరికలు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడం,రాత్రి వేళల్లో పర్యవేక్షణ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెడుతోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాత్రి సమయంలో చెత్త పారేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రహదారిని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పెంపుడు పిల్లి వివాదం....

**-బొల్లారం రిసాలా బజార్లో యువతి ఆత్మహత్య...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 20 మన వార్త :** బొల్లారం పరిధిలోని రిసాలా బజార్ ప్రాంతంలో శుక్రవారం




విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, శివం'స్ ప్రైడ్ అపార్ట్మెంట్లో నివసిస్తున్న అముదాల కుసుమలత 57, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, తన కుమార్తె తుమ్మల ప్రిన్సీ శ్రేష్ఠ 23, ఎంబీబీఎస్ విద్యార్థిని,తో ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఇంట్లో పెంపుడు పిల్లి విషయంపై స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం కుసుమలత తన తల్లి మెర్సీ రాజరత్నంతో కలిసి ఆసుపత్రి పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి, ప్రిన్సీ శ్రేష్ఠ గది సీలింగ్ ఫ్యాన్కు ఆకుపచ్చ రంగు చున్నీతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. తక్షణమే పొరుగువారు 108 అంబులెన్స్కు సమాచారం అందించగా, ఘటనాస్థలికి చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించి ఆమెను మృతురాలిగా ప్రకటించారు. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో, ఆకస్మిక భావోద్వేగానికి గురై ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదుదారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కార్మిక, వ్యవసాయ, ప్రజామోగ్యం లేని బడ్జెట్

**-సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 20**కార్మిక, వ్యవసాయ, ప్రజామోగ్యం లేని బడ్జెట్ అని సంక్షేమాన్ని విస్మరించారాని సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ ఆరోపించారు. సిరికొండ లో శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతు కార్మిక సంక్షేమమే తమ



ధ్యేయమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్లో నామమాత్రపు నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నది అన్నారు. బీడీ కార్మికులుతో పాటు లక్షల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం కార్మిక సంక్షేమానికి ఎదురు చూస్తుంటే ప్రభుత్వం ఇలా వ్యవహారించడం సరి అయింది కాదన్నారు. బడ్జెట్ లో 998: కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు.రైతే దేశానికి అన్నదాత అని చెప్పి వ్యవసాయ రంగానికి నిధులు మాత్రం పెంచకుండా హరాకోరా కేటాయించడం సరియైన పద్ధతి కాదన్నారు. కేవలం 23179 కొట్లు కేటాయించరన్నారు. రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న సమయంలో వారికిచ్చే నిధుల్లో పెంచకపోవడం ఏం పద్ధతి అన్నారు. అలాగే వైద్యం పట్ల ప్రభుత్వం బడ్జెట్లో చిన్న చూపే కనిపిస్తుంది అన్నారు గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే వైద్యం పడకేసిందని సరియైన నిధులు కేటాయించకపోతే వైద్యఅసేవలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజాఆరోగ్యంకూ 13679 కోట్లు కేటాయించారు అన్నారు. వ్యవసాయ రంగానికి ఏది ఏమైనా కార్మిక రంగానికి, వ్యవసాయ రంగానికి, ప్రజా వైద్యనికి ఆశజనకంగా లేదు అని, ప్రజలు ఆమోదించరు అన్నారు సమావేశం లో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, మండల నాయకులు బి కిశోర్, ఈ రమేష్, ఎస్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్ లు పంపిణి చేసిన సీఆర్పీఎఫ్ 81 బీఎన్



**-బేటాలియన్ కమాండర్ హిమన్స్ కుమార్ ప్రసాద్...**

**వాజేడు మార్చి 20 మనవార్త** సీఆర్పీఎఫ్ 81 బీఎన్ 34 మంది మహిళలకు కమాండర్ హిమన్స్ కుమార్ ప్రసాద్ కుట్టు మిషన్, ట్రైనింగ్ పత్రాలను అందించారు. వాజేడు మండలం పోలీస్ స్టేషన్ లో గత 30 రోజులుగా 34 మంది మహిళలకు కుట్టు మిషన్ లతో లిటిల్ కాస్ సొసైటీ ఎన్జీఓ నిర్వాహకులు నిదానపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో బొల్లె దావలి శిక్షణ ఇచ్చారు. 81 బీఎన్ సీఆర్పీఎఫ్ బేటాలియన్ మావోయిస్టులు సంచరించే ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మహిళలు దుస్తులు కుట్టుకుంటూ స్వయం ఉపాధి పొందాలని, ఆర్థికంగా వాళ్ళ కళ్ళమీద వారు నిలబడాలని ఉద్దేశంతో కుట్టు మిషన్ తో పాటు, ట్రైనింగ్ అయినా పత్రాలను అందించారు. మహిళలు కమాండర్ హిమన్స్ కుమార్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై సత్తిస్,గ్రామపంచాయతి సర్పంచ్ లు బేటాలియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మంచినీటి పైపుల లీకేజీలకు వెంటనే మరమత్తులు చేయాలి..

**- చైర్మెన్ ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**మంచినీటి సరఫరా పైపుల లీకేజీలను గుర్తించి త్వరగా మరమత్తులు చేయాలని మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. శుక్రవారం ఆబాది జమ్మికుంట మరియు జమ్మికుంట బస్టాండ్ ముందు లీకేజి అయిన మంచినీటి పైపులను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించారు. శుక్రవారం పట్టణ పరిధిలోనీ ఆబాది జమ్మికుంటలో ఇటీవల మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పర్యటించిన సందర్భంగా నల్ల నీరు సమస్య ఉందని స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ తెలిపి వార్డులలో పరిశీలించగా పలు చోట్ల పైపులు లీకేజ్ ఉందని తెలుపగా నీటి సప్లయ్ సిబ్బందికి తెలుపగా స్పందించి మరమ్మత్తు పనులు ప్రారంభించగా పనులను పరిశీలించారు. అదేవిధంగా జమ్మికుంట బస్టాండ్ ముందు మంచినీటి పైపుల లీకేజీ కాగా పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రజలకు నీటి విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగిత సుజాత అశోక్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల తనిఖీ..



**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ శుక్రవారం జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు తనుగుల ఆరోగ్య ఉప కేంద్రాన్ని,జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం 2 ను ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,ఫార్మసీ గంది,లేబర్ గదు లను మరియు రికార్డులను పరిశీలించారు. ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి, అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి,లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి టీబి వ్యాధి నిర్ధారణ కొరకు శిబిరాలు నిర్వహించి నములనాలను సేకరించాలి. హెచ్ పి వి వాక్సినేషన్ కు అర్హులైన బాలికలను వ్యాక్సిన్ వేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బీపీ,షుగర్ మందులు ప్రైవేటుగా వాడేవారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వ మందులు సమర్ధవంతంగా పనిచేస్తాయని,అభా కార్ట్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్,డాక్టర్ కార్తీక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, అడిదెల మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ స్టేషన్‌లో విశ్రాంతి గది ప్రారంభం...



**కరీంనగర్,మార్చి 20( మన వార్త ప్రతినిధి):**పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మరో ప్రాముఖ్యమైన చర్య చేపట్టారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి నూతనంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ అలం మాట్లాడుతూ, పోలీస్ విధులు ఎప్పటికప్పుడు ఒత్తిడితో నిండి ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో సిబ్బందికి విశ్రాంతి సదుపాయాలు కల్పించడం అవసరమని అన్నారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఏసీపీ విజయకుమార్, ట్రాఫిక్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్, లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో పాఠశాల ముఖ ద్వారం ఏర్పాటు




**బెజ్జంకి, మార్చి 20(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామములో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపూర్ గ్రామములో పాఠశాల ముఖద్వారం ఈ రోజు లక్ష్మీపూర్ సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి సొంత ఖర్చులతో పాఠశాల పేరును చూచించే బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ఏదో కొంత చేయాలన్న ఉద్దేశంతో ఈరోజు నేమ్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది . మనం చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో ఈ ఆలోచన వచ్చింది వచ్చిందే తడువుగా పాఠశాల పేరుతో బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. రాను రాను ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఏదో విధంగా ఇప్పుడు ఉన్న పాఠశాల విద్యార్థులకి తమకు తోచిన విధంగా విద్యార్థులకు అనుకూలంగా ఉండడం కొరకు వారు ఎంతో కొంత పాఠశాల విద్యార్థులకు తోడ్పడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సాదుద్దీన్,పాఠశాల ఉపాధ్యాయులు సునీత, పంచాయతీ కార్యదర్శి అనూష,ఉప సర్పంచ్ గంగాధర హరీష్,వార్డు సభ్యులు ముక్కిస రమణారెడ్డి,వెంకవ్వ,బాలవ్వ, లచ్చవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం...




**రామాయంపేట మార్చి 20 (మన వార్త ప్రతినిధి )** రామాయంపేట పట్టణంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో DRO గీత అగర్వాల్ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ు స్థానిక వివేకానంద పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ పక్షుల సంరక్షణ, ముఖ్యంగా అంతరించిపోతున్న పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను అధికారులు విద్యార్థులకు వివరించారు. మన పర్యావరణ సమతుల్యతలో పిచ్చుకల పాత్ర కీలకమని, వాటి ఉనికిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.

# ఆలయంలోని మహిళా సిబ్బందికి చీరల పంపిణీ..



**ఇల్లందకుంట,మార్చి20( మన వార్త ప్రతినిధి):**అపర భద్రాద్రిగా పేరుపొందిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మానవత దృక్పథంతో చీరలు పంపిణీ పంపిణీ చేశారు. శుక్రవారం ఆలయంలో పనిచేస్తున్న ఐదు మంది మహిళా సిబ్బందికి రామారావు తన సొంత డబ్బులతో ఖరీదు చేసిన చీరలను వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరలు అందించాలని ఒక చిన్న సదుద్దేశంతో వారికి శ్రీరామనవమి కానుకగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, నారాయణ రెడ్డి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో సంబరాలు..



**ఇల్లందకుంట,మార్చి20( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు విప్ రావడం పట్ల హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణసంచా కాల్చి ,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డివానిపల్లి సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, వంగ రామకృష్ణ, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఉన్నతమైన పదవులు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని కష్టకాలంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఇంకా ఉన్నతమైన పదవులు వెంకట్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఆకాంక్షించారు. మండలంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి మల్లేష్ ఫిషర్మెంట్ చైర్మన్ కరీంనగర్ జిల్లా వంగ రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ఉప సర్పంచ్ అరెల్లి రమేష్, గుండారపు సాయికుమార్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు ఐలయ్య, ధంసాని కిరణ్ పెద్ది అభి,జక్కు కుమార్,పరకాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి ఉపాధ్యక్షుడిగా రజనకు ప్రవీణ్ కుమార్...



**చేగుంట మార్చి 20 ( మన వార్త ప్రతినిధి)** జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన రచనకు ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరిగిందని పార్టీ పిలుపుమేరకు పనిచేయడం జరుగుతుందని అధిష్టానం ఏ పిలుపునిచ్చిన పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు, తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా సహకరించిన వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు, జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన ప్రవీణ్ కుమార్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికల సహకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సంద్రుగు సతీష్, ప్రసాద్ రెడ్డి, ఎల్లారావు, తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు...



**జహీరాబాద్, మార్చి 20 (మన వార్త):** ఓ వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ కె రాజేందర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ంమొగుడంపల్లి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ వాజిద్ (29), తండ్రి ముల్తానీ, గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోయాడు. ఈ నెల 16 ఉదయం సుమారు 11 గంటల సమయంలో కిరాణా షాపుకు వెళ్లి సాగర్ (గుట్కా) తీసుకు వస్తాను అని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ంకుటుంబ సభ్యులు తమ బంధువులు, స్నేహితులు మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. దీంతో అతని భార్య అంజుమ్ బేగం శుక్రవారం చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు..



**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో శ్రీ పరా భవనామ సంవత్సర ఉగాది వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పండగలయొక్క ప్రాముఖ్యతను, సంప్రదాయ విలువలను పిల్లలకు తెలియజేయడం కోసం, ఉగాది పండగ విశిష్టతను తెలియజేస్తూ, అరు రుచులతో ఉగాది పచ్చడిని విద్యార్థుల ముందు తయారుచేసి పచ్చడి ప్రాముఖ్యతను తెలిపారు. ఉగాది పచ్చడి,భక్షాలు మరియు పులిహోర విద్యార్థులకు పంపిణీ చేశారు. పండుగల విశిష్టలను తెలియజేస్తూ,ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ పిల్లలు పాఠశాలకు రావడానికి ఆసక్తిని పెంచుతున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కే. శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ జి.స్రవంతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దబ్బెట రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం, ఎస్.కుమారి, వి.వి స్పందన, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి...



**–మున్సిపల్ కమిషనర్లకు సూచించిన అదనపు కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 20** మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. శుక్రవారం రోజు అయన ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని , ముఖ్యంగా పారిశుద్ధ్యం , వ్యర్థాల నిర్వహణ , ఆస్తి పన్ను , దుకాణాల అద్దె వసూలు , జననం మరణ నమోదు , వేసవిలో నీటి సరఫరా కార్యాచరణ , మురుగు కాలువల శుభ్రత , వీధి కుక్కల నిర్వహణ , పార్కులలో పచ్చదనం నిర్వహణ , వీధిదీపాల నిర్వహణ మార్కెట్ పనులు ఏ స్థాయిలో ఉన్నాయో , ఎల్.ఆర్.ఎస్ , వంటి వాటి పై మున్సిపల్ కమిషనర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని , ప్రతి వీధి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణ , పారవేతలో సమర్థవంతమైన విధానాలు పాటించాలని తెలిపారు. ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలని , వంద శాతం పన్ను వసూలు చేయాలని , లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్లకు సూచించారు. మున్సిపల్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందచేసిన కాంగ్రెస్ నాయకులు...



**చిన్న శంకరంపేట మార్చి 20 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని 90 మంది ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా (రంజాన్ గిఫ్టును) కాంగ్రెస్ నాయకులు అందజేశారు, ఈ సందర్భంగా సూరారం గ్రామానికి చెందిన 12 మంది ముస్లిం సోదరులకు యువజన కాంగ్రెస్ నాయకులు రాజకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు అక్బర్ చేతుల మీదుగా రంజాన్ తోఫా ను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేష్ మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మైనార్టీ సెల్ నాయకులు అక్బర్ యువజన కాంగ్రెస్ నాయకులు రాజకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం...

**–స్వర్ణగిరిలో ఘనంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణం...**

**–సూర్యప్రభ వాహనం పైన శ్రీరామ చంద్రమూర్తి...**

**–చంద్రప్రభ వాహనం పై ఊరేగిన స్వర్ణగిరిషుడు...**

**–ఘనంగా పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 20** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరిలో వసంత నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉదయం యాగశాలలో పుణ్యా హవాచనం , కుంభ స్థాపనం , అరణి మథనం వంటి వైదిక కార్యక్రమాలను జరిపి అగ్ని ప్రతిష్ట గావించారు. అనంతరం శ్రీ మద్రామాయణ పారాయణము , హోమము నిర్వహించారు. శ్రీ రామ చంద్ర మూర్తిని సూర్య ప్రభ వాహనం మీద ఊరేగించడం జరిగింది.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబ రాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.



అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు శ్రీవారిని చంద్రప్రభ వాహన సేవను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ఊరేగింపుగా నిర్వహించారు. ఈ దివ్య ఊరేగింపులో భక్తులు విశేషంగా పాల్గొని గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు.

# ఎక్సైజ్ శాఖ ప్రత్యేక తనిఖీలు...



**జహీరాబాద్, మార్చి 20 (మన వార్త):** మద్య నిషేధం మరియు అబ్కారీ శాఖ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం జహీరాబాద్ ఎక్సైజ్ అధికారులు తెలంగాణ సరిహద్దు లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మద్య నిషేధం మరియు అబ్కారీ శాఖ జహీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జహీరాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ లు అనుదీప్, మురళి, హనుమంతు, కానిస్టేబుల్ మల్లమ్మ, తదితరులు కలిసి తెలంగాణ సరిహద్దుల్లో పలు వాహనాలను తనిఖీ చేసి, వాహనాల్లో తరలిస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టు బడిన మద్యం సీసాల కు సంబంధించి రసీదులు చూపిస్తే మద్యం సీసాలు తిరిగి ఇస్తామని, లేదంటే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

# మండల ప్రజలకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు



**-నూర్ భాష సంఘం అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్ పిలుపు...**

**ఇల్లంతకుంట,మార్చి 20 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు,మహిళలకు,యువతకు ముస్లిం సోదరులకు నూర్ భాష సంఘం మండల అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్ ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారని పేర్కొన్నారు. పదకొండు నెలలు ఎదురు చూసే ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ అల్లాహ్‌ను ప్రార్థించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ప్రార్థనలు చేస్తారని చెప్పారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉన్న సమయంలో ఇతర కులస్తులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామాల్లోని మిత్రులు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి సహకరించారని తెలిపారు. వారి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఇలాగే అందరూ ఐక్యంగా కలిసి మెలిసి ఉండాలని కోరారు. నెలరోజులు రంజాన్ మాసం ముగియడంతో కొంత భావోద్వేగం కలిగినా,అందరూ ఆనందంగా ఈదుల్ ఫితర్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# గంగాధర క్షేత్రంలో ఉగాది పంచాంగ శ్రవణం



**-రాశి ఫలాలు తెలుసుకున్న భక్తులు..క్షేత్రంలో సందడి...**

**ఇల్లంతకుంట,మార్చి 20 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఉగాది పండుగ సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ పురోహితుడు మూగు నాగరాజు శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. నూతన సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా భక్తులు తమ రాశి ఫలాలు,సంవత్సరానికి సంబంధించిన ముఖ్య విషయాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజు, వార్డుసభ్యుడు రాకం సుమన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఎద్దు మృతి...



**-రైతుకు వరుస నష్టాలు..ఆవేదనలో ఎల్లయ్య...**

**ఇల్లంతకుంట,మార్చి 20 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో పిడుగుపాటుతో ఎద్దు మృతి చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేశవేణి ఎల్లయ్యకు చెందిన ఎద్దు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పిడుగుపాటే కారణమై ఉండొచ్చని వారు భావిస్తున్నారు. ఇదే రైతుకు చెందిన మరో ఎద్దు గతంలో విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన విషయం తెలిసిందే. వరుసగా పశువులు మృతిచెందడంతో రైతు ఎల్లయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ విలపిస్తున్నాడు. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వం,సంబంధిత అధికారులను వేడుకుంటున్నాడు.

# కవి సమ్మేళనాలతో భాషాభివృద్ధికి నూతన దిశ..

**-సాహిత్య కార్యక్రమాలతో భాషా చైతన్యం పెంపొందాలి: డా. వాసరవేణి పరశురాములు..**

**ఇల్లంతకుంట,మార్చి 20 (మన వార్త ప్రతినిధి):**భాషాభివృద్ధికి కవి సమ్మేళనాల వంటి సాహిత్య కార్యక్రమాలు



నూతన దిశను చూపిస్తాయని బాల సాహితీవేత్త డాక్టర్ వాసరవేణి పరశురాములు అన్నారు. గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవీన సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన భాషను మనమే అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మన జిల్లా సాయుధ పోరాటానికి ముఖ్య భూమిక వహించిందని గుర్తు చేస్తూ,ఈ ప్రాంతంలో సుమారు 200 మంది పీహెచ్‌డీ పట్టాలు సాధించడం భాషా పరంగా గౌరవకారణమని తెలిపారు. సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన బద్దం ఎల్లారెడ్డి జన్మించిన నేలపై కవి సమ్మేళనం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో నవీన సాహితి సంస్థను స్థాపించి ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ వొరవడిని నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా నవీన సాహితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాజమౌళి వ్యవహరించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లంతకుంట ఎస్సై అశోక్,ఉప సర్పంచ్,గంగాధర క్షేత్ర నిర్వాహకులు మూగు నాగరాజు శర్మ, ఆనందరావు ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,డాక్టర్ జగన్ మోహన్ రావు,నవీన సాహితి కార్యదర్శి రణం మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కవులు తప్పెట ఓదయ్య, బిల్ల సతీష్ కుమార్,రేగుల బిక్షపతి,ఎం. సుగుణ,వై. శ్రావణి,గైని శ్రీనివాస్ గౌడ్,వొల్లాల మధుసూదన్ తమ కవిత్వంతో ఆకట్టుకున్నారు. 'నేను సైతం'సేవా సంస్థ ప్రారంభం ఇదే వేదికపై 'నేను సైతం'సేవా సంస్థను ప్రారంభిస్తున్నట్టు నవీన సాహితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాజమౌళి ప్రకటించారు. సమాజంలో నిరాదరణకు గురైన మహిళలు,ఆదరణ లేని వృద్ధులు,అనాథ బాలలు,ప్రతిభ ఉన్నప్పటికీ అవకాశాలు లభించని పేద విద్యార్థులకు చేయూత అందించడం ఈ సంస్థ లక్ష్యమని తెలిపారు. సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వారికి సహకారం అందించే దిశగా ఈ సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.

## రాచర్ల బొప్పపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన భూములను గుర్తించాలి



**ఎల్లారెడ్డిపేట మార్చి 20: (మన వార్త ప్రతినిధి)** రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన భూములను వాటికీ హద్దులు నిర్ణయించాలని కోరుతూ బొప్పపూర్ పాలకవర్గం స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు కొత్త ప్రసాద్ రావు, చల్ల పద్మ రెడ్డి బొమ్మణవేణి వెంకటేష్, నాయకులు ఇల్లేందుల శ్రీనివాస్ రెడ్డి, ఏలూరి శ్రీనివాస్ మరియు బాబు లు పాల్గొన్నారు.

# పరిశ్రమ ఏర్పాటుకు ఎన్‌ఓసి ఇచ్చేది లేదు...



**-సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్...**

**చిన్న శంకరంపేట మార్చి 20( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామ శివారులో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఎంహెచ్ ప్యాక్ టెక్ , నిర్మాణం కోసం గతంలో నిర్మాణం చేయొద్దంటూ కంపెనీ పనులను గ్రామస్తులు నిలిపివేశారు, ఈ విషయంపై జిల్లా అధికారుల నుండి చందంపేట గ్రామపంచాయతీకి అధికారులు నోటీసులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పద్మ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు, కంపెనీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని కంపెనీ గ్రామానికి అతి చేరువలో ఉన్నందున కంపెనీ ద్వారా వెలువడే వ్యర్థాలతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని కంపెనీ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వకూడదని గ్రామ సభలో తీర్మానం చేశారు, గ్రామసభలో గతంలోనే కంపెనీ వద్దని చెప్పిన మళ్లీ గ్రామసభ నిర్వహించడం ఎందుకని గ్రామసభ రసాభాసగా కొనసాగింది, పరిశ్రమకు అనుమతులు ఇవ్వకూడదని గ్రామసభలో గ్రామ ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు పరిశ్రమ యాజమాన్యం వద్ద భేరసారాలు ఆడితే సహించేది లేదని తెలిపారు, దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఎట్టి పరిస్థితిలో పరిశ్రమకు ఎన్వోసీ ఇవ్వొద్దంటూ గ్రామసభలో ఆందోళనకు దిగారు, దీంతో గ్రామసభ ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గ్రామ సభ వద్దకు చేరుకొని గ్రామస్తులను సముదాయించి శాంతింప చేశారు. సర్పంచ్ ప్రవీణ్ కుమార్ కార్యదర్శి పద్మ మాట్లాడుతూ పరిశ్రమకు ఎట్టి పరిస్థితిలో ఎన్ఓసి ఇచ్చేది లేదని గ్రామ సభలో గ్రామస్తుల సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని ప్రస్తుత పాలకవర్గం ఐదు సంవత్సరాల వరకు ఉంటుందని పాలకవర్గం సమయం పూర్తయ్యే వరకు పరిశ్రమకు ఎన్ఓసి ఇచ్చేది లేదని వారు తెలిపారు, జిల్లా అధికారులు పరిశ్రమ అనుమతి కోసం చేసిన ఫిర్యాదు పై నోటీసులు ఇవ్వడంతోనే ఈరోజు గ్రామసభ నిర్వహించడం జరిగిందని గ్రామస్తుల అభిప్రాయం మేరకు పరిశ్రమకు ఎలాంటి అనుమతులు ఇవ్వబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పద్మ తో పాటు వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుర్రాల గొంది గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ సిద్ధోగం...



**-గౌడ సంఘ సభ్యుల ఐకమత్యంతో అంగరంగ వైభవంగా వేడుకలు...**

**నారాయణరావుపేట,మార్చి 20 (మన వార్త ప్రతినిధి);**సిద్దిపేట జిల్లాలోని నారాయణరావుపేట మండలం గుర్రాల గొంది గ్రామం శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలతో భక్తి సంద్రంగా మారింది. ఆదివారం పోచమ్మ బోనాలతో ప్రారంభమైన ఈ మహోత్సవాలు సోమవారం పుట్టకు ధనిపోసుడు,మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు,కళ్యాణ మహోత్సవంతో ఉత్సాహంగా కొనసాగి,బుధవారం అమ్మవారి బోనాలతో వైభవంగా ముగింపు దశకు చేరుకున్నాయి. ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. గౌడ సంఘ సభ్యులు ఐకమత్యానికి ప్రతీకగా నిలిచి ప్రతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. గ్రామానికి విచ్చేసిన బంధువులు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం నిర్వహణ తీరు,ఐకమత్యం పట్ల గ్రామస్తులతో పాటు వచ్చిన బంధువులు సైతం ప్రశంసలు కురిపిస్తూ గౌడ కులస్తులను అభినందించారు. మొత్తం మీద గుర్రాల గొంది గ్రామంలో నిర్వహించిన ఈ సిద్ధోగం వేడుకలు భక్తి,ఐకమత్యానికి ప్రతీకగా నిలిచాయి.



## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ రాష్ట్ర నాయకులు జుబేర్ పాషా



**గజ్వేల్ మార్చ్ 20 మన వార్త ప్రతినిధి** పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ రాష్ట్ర నాయకులు ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా శుక్రవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు జుబేర్ పాషా మాట్లాడుతూ అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మరియు కేటీఆర్, హరీష్ రావు కు బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, క్రమశిక్షణ దానగుణం సోదర భావంకు ప్రతీక రంజాన్ పండుగ అని ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషం నింపాలని అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం ప్రజా సంక్షేమం జరిగిందని రాబోయే రోజుల్లో మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని, కెసిఆర్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు,

## ఇఫ్తార్ విందులో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డి.ఎస్.పి నాగేంద్ర చారి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం



**ఎల్లారెడ్డి పేట మార్చి :20 (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తారు విందులో శుక్రవారం జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ షేక్ సభేర బేగం పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పండుగ అన్నారు. సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు భారీగా ముస్లిం లు హాజరయ్యారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య మండల విద్యాధికారి కృష్ణ హరి , సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అద్యక్షులు సాహెబ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యాక్షులు షేక్ గౌస్ ఎఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల పోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సంఘ ప్రతినిధులతో కలిసి ఒకరికొకరు పండ్లు తినిపించుకున్నారు అనంతరం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను నాయకులను ముస్లిం కమిటీ తరఫున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గౌస్ బాయ్ శాలువాలతో సన్మానించారు

# మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందించాలి

**-మొక్కజొన్న కంకికి గింజలు లేవని రైతుల ఆవేదన...**

**-ధర్మవరం రైతుల డిమాండ్...**



**వాజేడు మార్చి 20 మానవార్త** మొక్కజొన్న పంటలో కంకులకు గింజలు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయాం అని మొక్కజొన్న రైతులు ఆవేదన చెందుతున్నారు. వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామ రైతులు మొక్కజొన్న పంట వద్ద తెలంగాణ రైతు సంఘం వాజేడు మండల కార్యదర్శి గౌరారపు చంద్రశేఖర్,తునికి రఘుబాబు, కుమ్మరి రవి , కొందరు రైతులు మాట్లాడుతూ హైటేక్ కంపెనీ ఆర్గనైజర్, ఫీల్డ్ ఆఫీసర్ ఎచ్ ఎయిట్ ఎం ఎస్ అను మొక్కజొన్నను సాగుచేస్తే 30 క్వింటాల నుండి 45 క్వింటాల వరకు పంట వస్తుందని చెప్పారని అన్నారు. హైటేక్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ లు చెప్పిన విధంగా పంట మొదటి దశ నుండి చివరి దశ వరకు వారు చెప్పిన మందులు వేస్తు,చెప్పిన రీతిలో మందులు పిచుకరి చేసిన కానీ పంట దిగుబడి రాలేదని ఆవేదనగా తెలిపారు. హైటేక్ నకిలీ విత్తనాల లోపం వలనే మొక్కజొన్న కంకులకు 95 శాతం గింజలు పోసుకోలేదని,మా దగ్గర చేనులలో సుమారు 15 ఎకరాలు పంట వేసి నష్టపోయమని,హైటేక్ కంపెనీ ఆర్గనైజర్ అందరికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు. మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ స్పందించి నష్టపోయిన రైతులకు కంపిని వద్దనుండి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. నష్టపరిహారం అందజేయక పోతే రైతులందరం ఏకంఅయి పెద్ద ఎత్తున ఆందోళన చేసి నష్టపరిహారన్ని సాధించుకుంటామని తెలిపారు.

## ఎల్లారెడ్డిపేట రెడ్డి సంఘం అధ్యక్షుని గా కుంభాల సుధాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెడ్డి సంఘం సభ్యులు




**ఎల్లారెడ్డి పేట మార్చి 20: (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంఘుశీ అధ్యక్షులు గా కుంబాల సుధాకర్ రెడ్డి ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష బరిలో కుంబాల సుధాకర్ రెడ్డి, గోగురి చిన్న శ్రీనివాస్ రెడ్డి, వంగ శ్రీకాంత్ రెడ్డి, జంగా పద్మ రెడ్డి, నలుగురు పోటీలో ఉండగా విత్‌డ్రా లో ఆఖరి రోజున ముగ్గురు నామినేషన్ లు ఉపసంహరించు కోవడం తో సుధాకర్ రెడ్డి ఏకగ్రీవం అయ్యారు. ఉపాధ్యక్షులుగా గోగురి చిన్న శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జంగా పద్మా రెడ్డి, క్యాషియర్ గా వంగ శ్రీకాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుంభాల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. రెడ్డి కుల బాంధవులకు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాడి వెంకటరెడ్డి, రాగుల ఎల్లారెడ్డి, జంగా ప్రవీణ్ రెడ్డి, చిన్ని రవీందర్ రెడ్డి, హిప్ప రవీందర్ రెడ్డి, గుర్రాల సత్య రెడ్డి, సద్ది వెంకటరెడ్డి, మోతే సుధాకర్ రెడ్డి, మోడ్స్ ఎల్లారెడ్డి, సవీన్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, గోగురి శ్రీనివాస్ రెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, గుర్రాల రాజు రెడ్డి, గుర్రాల చంద్ర మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుమాల లో సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**-300 మంది కి వైద్య పరీక్షలు...**

**-50% మంది ప్రజలకు బిపి షుగర్లు ఉన్నట్టు వైద్య పరీక్షలో వెల్లడి....**

**ఎల్లారెడ్డిపేట మార్చి 20 : (మన వార్తా ప్రతినిధి )**ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామపంచాయతీ ఆవరణలో కరీంనగర్ సన్రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు,ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఎస్ శరవిందు ప్రారంభించారు,ఈ సందర్భంగా సర్పంచ్ శరవిందు మాట్లాడుతూ కరీంనగర్ సన్రైస్ హాస్పిటల్ వారు అడగగానే దుమాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు సుమారు 50 శాతం మందికి బీపీ షుగర్ లు ఉన్నట్లు వైద్య పరీక్షలో వెల్లడైనట్లు వైద్యులు ప్రకటించారు,వైద్య శిబిరంలో ఉప సర్పంచ్ విశాల్ వార్డు సభ్యులు స్వామి బాలయ్య ఆర్ఎంపీ వైద్యులు రవి శ్రీనివాసులున్నారు




## బొప్పాపూర్ లో ఈ నెల 22,23,24 తేదీల్లో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం



**ఎల్లారెడ్డిపేట మార్చి 20 : (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఈ నెల 22,23,24 తేదీల్లో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టినట్లు స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు, శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని డప్పు చప్పులతో మాల అంబేద్కర్ సంక్షేమ సంఘం వారు ఎదుర్కొని సంఘ భవనంలో రేణుక ఎల్లమ్మ తల్లికి మంగళారతులతో పూజించి, ఒడిబియ్యం పోసి, రేణుక ఎల్లమ్మ సిద్ధోగం ఘనంగా జరిపించాలని, ఎల్లమ్మ తల్లి యొక్క దీవెనలను సంఘ సభ్యులు అందరిపైనా, గ్రామస్తులపైన, గ్రామంలో పాడి పంటలు పుష్కలంగా పండాలని రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు సంఘ సభ్యులపై ఉండాలని వేడుకుని పదివేల 16 రూపాయలు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మాల అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరటి భాను, ఉపాధ్యక్షులు గడ్డం దేవరాజు, కార్యదర్శి నీరటి గోపాల్, క్యాషియర్ గడ్డం సత్యం, ముఖ్య సలహాదారులు బత్తుల నర్సింలు, సంఘ సభ్యులు బెస్త దేవచంద్రం, నీరటి మహేష్, ఏలూరి శ్రీనివాస్, పండుగ సత్యం, ఏలూరి కృష్ణ, గడ్డి నరేష్, గడ్డం కుమార్, గడ్డం రాకేష్, గడ్డం చిన్న రాములు, బత్తుల వినయ్, గడ్డం నరేష్, కొత్త ప్రసాద్ మరియు సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు, గౌడ సంఘం సభ్యులు ముషికం కిషన్ గౌడ్, అతికం నరస గౌడ్, ముష్కం లక్ష్మీనారాయణ, ముష్కం అనిల్, ఉల్లి మహేష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజిరెడ్డి కుటుంబ సభ్యులతో సెల్ ఫోన్లో మాట్లాడిన బండి సంజయ్



**-నేను ఉన్న,బాధపడొద్దు. ధైర్యంగా ఉండాలి...**

**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 20 :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు చందుపట్ల రాజిరెడ్డి గుండెపోటుతో తేది 17-03- 2026 మంగళవారం రాత్రి ఓంటి గంట ప్రాంతంలో మరణించారు,ఈ విషయాన్ని తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం ఢిల్లీ నుండి ఫోన్లో రాజిరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనో ధైర్యాన్ని కల్పించారు,నేనున్నా బాధపడొద్దు ధైర్యంగా ఉండాలని రాజిరెడ్డి కూతురు స్వాతికా రెడ్డి కుమారుడు అక్షిత్ రెడ్డి లతో మాట్లాడారు ఢిల్లీ నుండి రాగానే ఇంటికి వచ్చి మిమ్మల్ని కలుస్తానని పేర్కొన్నారు.

## ఈ నెల 27 న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**-ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 20 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన అయోధ్యపుర వాసి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా ఈ నెల 27 వ తేదీ నా వేద బ్రాహ్మణులచే జరపబడుతుందని ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు, అట్టి కరపత్రాలను శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు,భక్త జనులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించి శ్రీ సీతారామచంద్ర స్వామి కృపకు పాత్రులు కాగలరనికోరారు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ముందు ముందు మరెన్నో దైవ కార్యములు నిర్వహించుటకు భక్త మహాశయులు ధన వస్తు రూపేనా 9441925323 విరాళాలు అందించి సహకరించాలని ట్రస్ట్ కోరింది, కళ్యాణ దాతలుగా కూర్చుండే భక్తులు ఆశ్రమంలో సంప్రదించాలని కోరారు కళ్యాణం అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు బ్రహ్మశ్రీ పారువెల్ల ఫణి శర్మ శ్రీరామచంద్ర స్వామి గురించి ప్రవచనం చెబుతారు,అనంతరం భక్త జనానికి అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తారు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి గ్రామపురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ కార్యదర్శి శ్రీనివాస్ గుప్త రామ్ రెడ్డి కిషన్ రెడ్డి గంప నాగేంద్ర గుప్తా తోట వేణు గుప్తా ద్యాపదేవయ్య యాదవ్ చకిలం నారాయణ గుప్తా బండారి బాల్ రెడ్డి రాము గుప్తా గంట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,



## ఆది శ్రీనివాస్ విప్ ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎల్లారెడ్డిపేట మార్చి 20 : (మన వార్తా ప్రతినిధి)**తెలుగు నూతన సంవత్సరము ఉగాది పర్వదినం న ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను వేములవాడ లోని ఆయన స్వగృహంలో ఎల్లారెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య , జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మండల కాంగ్రెస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్ నారాయణపూర్ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి షకీల్ ఇలియాస్ బాబా తదితరులు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు,

## ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**ఎల్లారెడ్డిపేట మార్చి 20: (మన వార్తా ప్రతినిధి)**గొల్లపల్లి-బొప్పాపూర్ ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 400 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో జామా మసీదులో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గొల్లపల్లి-బొప్పాపూర్ ఇరు గ్రామంలో ముస్లిం సోదరులకు సుమారు 400 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ హాజరై విందులో పాల్గొనడం జరిగింది. సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ...ముస్లింలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో రంజాన్ ఒకటి, ఈ పండుగ వేళ మతసామరస్యాన్ని చాటిచెప్పేలా అందరూ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తుంటారు, మనకు ఉన్న దానిలో మరొకరితో పంచుకోవడం అనే సందేశాన్ని రంజాన్ మాసం తెలియజేస్తుంది, నేడు బొప్పాపూర్ గ్రామం జామా మసీద్ లో గొల్లపల్లి బొప్పాపూర్ ఇరు గ్రామాల ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు, నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోపా కూడా రాష్ట్రప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలిపారు, లౌకికత్వాన్ని చాటి చెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమాన సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముష్కం దత్తాద్రి గౌడ్, సంగీతం శ్రీనాథ్, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ షేక్ సాబేర- గౌస్, కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి వార్డు సభ్యులు,జామ మసీద్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ ఖలీద్, మహమ్మద్ షాకిర్ హుస్సేన్, అబుజాని, అల్తాఫ్ హుస్సేన్, మహమ్మద్ అశ్వక్, జహూర్, వహీద్, మహమ్మద్ అస్లాం,తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు



## గడ్డమీది తాండలో ఘనంగా ఉగాది వేడుకలు, పంచాంగ పఠనం, అన్నదానం కార్యక్రమాలు విజయవంతం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(మన వార్త) మార్చ్ 20** సిరికొండ మండలం గడ్డమీది తాండ గ్రామంలో ఉగాది పండుగను గ్రామ ప్రజలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ ప్రాంగణంలో పంచాంగ పఠనం నిర్వహించగా, గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పండుగ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించి, గ్రామ ప్రజలకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామంలోని యువకులు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి భక్తి పాటలు, సాంప్రదాయ కార్యక్రమాలతో ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయక్, కర్బా జి. బాల్‌రాజ్ నాయక్, కరోబారి భద్య నాయక్, బి. కాశీరామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ రవి నాయక్, మాంగ్య నాయక్, జి. బాల్ కిషన్ నాయక్, గిరిజన జన సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బట్టు లక్ష్మణ్ నాయక్, గ్రామ పెద్దలు, యువకులు మరియు ఎం. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జి. బాల్ కిషన్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎల్లారెడ్డి పేట మార్చి 20:(మన వార్త ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉగాది సందర్భంగా గురువారం కరీంనగర్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామిరెడ్డి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ షకీల్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు

## పరాబనామ సంవత్సరం పురస్కరించుకుని విశ్వబ్రాహ్మణులు ప్రత్యేక పూజలు



**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 20** గంభీరావుపేట మండల కేంద్రంలోని ఉగాది పరాభవ నామ సంవత్సరం మొదలుకొని గంభీరావుపేటలో శ్రీ మహమ్మాయిదేవి ఆలయం నందు అమ్మవారికి విశ్వబ్రాహ్మణ మనోమయ సంఘ సభ్యులు అందరూ ప్రతి సంవత్సరం పండగను చాలా ఘనంగా జరుపుకుంటారు దాదాపు మూడు రోజుల నుండి నాలుగు ఐదు రోజుల వరకు ప్రత్యేక పూజలు అమ్మవారికి పూజలు చేస్తారు అనంతరం అమ్మవారి కళ్యాణం మరియు అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు ప్రతి సంవత్సరంఉగాదికి ముందు రోజు అమావాస్య పర్వదినాన వారి యొక్క పనిముట్లను అమ్మవారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు చేస్తారు విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన అమ్మవారిని ప్రతి సంవత్సరం అందరికీ మంచి జరగాలని అందరూ కలిసికట్టుగా ఏకతాటిగా జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## ఉగాది పర్వదినాన చిన్ననాటి స్నేహితులు 93-94 ఎస్ ఎస్ సి బ్యాచ్ సంబరాలు



**మన వార్తా ప్రతినిధి గంభీరావుపేట మార్చి 20** గంభీరావుపేట మండల కేంద్రంలోని చిన్ననాటి స్నేహితులు ఎస్ఎస్సి బ్యాచ్ 9394 స్నేహితులు ఉగాది పర్వదినాన కలుసుకున్నారు ప్రతి సంవత్సరం ఉగాది రోజున చాలా సంతోషంగా స్నేహితులందరూ కలుసుకున్నారు

## సమాజానికి మార్పుకు నాంది పలికేది జర్నలిస్టులే

**-ప్రజా చైతన్యాన్ని రగిలించి సమాజ మార్పుకు నాంది జర్నలిస్టులే...**

**-ముస్లిం ఐక్య సంఘం నేతలు మౌలానా షేక్ ముజాహిద్ షేక్ హుస్సేన్ సాహెబ్....**




**మధిర, మార్చి20(మనవార్త)** సమాజానికి మంచి జరగాలనే ఉద్దేశంతోనే జర్నలిస్టులు ఎల్లప్పుడు పనిచేస్తుంటారని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు. గురువారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మధిర జర్నలిస్టులకు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని జర్నలిస్టు గౌరవ మర్యాదలకు సూచకగా ఐక్య సంఘం రంజాన్ తోఫాను అందించింది. ఈ సందర్భంగా సంఘం నేతలు ముజాహిద్, హుస్సేన్ మాట్లాడుతూ,సమాజ మార్పుకు,అభివృద్ధికి సామాజిక న్యాయానికి జర్నలిస్టులు మూలస్తంభాలుగా నిలుస్తారు అని అన్నారు. వార్తలను నిష్పాక్షికంగా అందిస్తూ,ప్రభుత్వాలను జవాబుదారీ చేస్తూ,అణగారిన వర్గాల గొంతుకగా మారి, ప్రజా చైతన్యాన్ని రగిలించడం ద్వారా జర్నలిస్టులు సమాజంలో సానుకూల మార్పుకు నాంది పలుకుతారు అని అన్నారు. ముస్లిం ఐక్య సంఘం ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తే ఆ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారి పాత్ర చాలా గొప్పదని రంజాన్ సందర్భంగా వారిని గౌరవించుకోవడం సంఘం బాధ్యతగా తీసుకొని చిరు కానుకను(తోఫా) అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ కార్యదర్శి మధిర మండల ప్రెస్ క్లబ్ ప్రసార కార్యదర్శి టీ.రమేష్, ఐక్య సంఘం నేతలు సయ్యద్ రషీద్, వేల్పుల రామారావు, దోర్నాల కృష్ణ, గద్దల కళ్యాణ్ ఇతర జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి రథసారథుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత...**
**-భట్టి చొరవతో అద్దంలాంటి రోడ్ల విస్తరణకు రూ.594 మంజూరు..**
**-ఇల్లందులపాడులో భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం...**

**మధిర, మార్చి 20(మనవార్త ):**ప్రజల కలలను సాకారం చేసే దిశగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఖమ్మం జిల్లాలో మధిర రోడ్లకు మహర్దశ పట్టింది అని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. ఖమ్మం జిల్లాలో మధిర,బోనకల్,ఎర్రుపాలెం,వైరా మండలాల్లో ఐదు ప్రధాన రహదారులు (ఫోర్ లైన్)విస్తీరణకు ప్రభుత్వం రూ.594 కోట్ల భారీ నిధులు మంజూరు చేయడంతో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లందులపాడులో భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సమయంలో రోడ్ల దుస్థితిని చూసి ఇలాంటి రోడ్లలోనా నా ప్రజలు నడిచేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అద్దంలాంటి రోడ్లతో పట్టణాలు,పల్లెలు కళకళలాడిస్తామని ప్రజలకు మాటిచ్చారని అన్నారు. అభివృద్ధి రథసారథుడు ప్రజలకు ఇచ్చిన మాటతోనే పట్టణ గ్రామాల రహదారుల రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. డిప్యూటీ సీఎం నో పాలిటిక్స్ ఓన్లీ అభివృద్ధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చావాసత్యనారాయణ, సూర్యదేవర కోటేశ్వరరావు, బోడెపూడి గోపీనాథ్,చావా వెంకటేశ్వరరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,తేల స్వామి, కంభంపాటి మురళి,తాళ్లూరి రాధా కుమార్,తాళ్లూరి భాస్కర్, గద్దల కృష్ణ,డేవిడ్,గోపి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా రంజక బడ్జెట్‌తో సంక్షేమం అభివృద్ధి సమన్వయం: ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(మన వార్త) మార్చ్ 20**తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించారని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసినట్టు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా 1.15 కోట్ల మందికి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ పథకం అనుకోని ప్రమాదాల్లో కుటుంబాలకు రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించడం గొప్ప నిర్ణయమని, ఉద్యోగులు దీన్ని హర్షిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టడం ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని అన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రవర్తనను ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన బాధతో వారు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుండటాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

## కర్నాటి రామారావు సేవలకు తగిన గుర్తింపు లభించింది

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా రామారావు ఎన్నిక అభినందనీయం...**
**-సూర్యదేవర కోటేశ్వరరావు...**



**మధిర, మార్చి20(మనవార్త):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మధిర మండలంలోని కృష్టాపురం గ్రామానికి చెందిన ఆ గ్రామం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఎన్నికయ్యారు. రామారావు పార్టీలో నూతన పదవి పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు రామారావుకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మీ కష్టానికి,పార్టీకి మీరు అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కల్పించారని అన్నారు. ఈ బాధ్యతతో ప్రజలకు మరింత సేవ చేస్తూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాము.

## దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 20** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఇసియల్ సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి , ఆలేరు ఎమ్మెల్యే పిఆర్ఓ ఆదిమూలం సురేష్ వాళ్ళ పెద్దనాన్న , సీనియర్ నాయకులు , భాగవత కళాకారుడు ఆదిమూలం అంజయ్య గత 10 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కీ/శే అంజయ్య నివాసానికి చేరుకుని ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి , వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రోజ్ వాటర్ చర్మం, జుట్టుకు సహజ సంరక్షణ



**డెస్క్,** రంగురంగుల గులాబీలు కేవలం మనసుకు ఆహ్లాదాన్ని మాత్రమే కాదు, సౌందర్య పరిరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయి. గులాబీ రేకులను నీటిలో మరిగించి తయారు చేసే రోజ్ వాటర్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం వల్ల ఇది చర్మం, జుట్టుకు అనేక విధాలుగా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ చర్మానికి సహజ టోనర్‌లా పనిచేస్తుంది. ఇది చర్మంలోని జూం స్థాయిని సమతుల్యం చేయడంలో, రంధ్రాలను బిగుతుగా చేయడంలో, వాపు తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఫేస్ మిస్ట్‌గా ఉపయోగిస్తే చర్మానికి తక్షణమే తాజాదనం, తేమను అందిస్తుంది. క్లెన్సర్‌గా ఉపయోగించడం ద్వారా ముఖంపై పేరుకుపోయిన మురికి, జిడ్డును తొలగించి చర్మాన్ని శుభ్రంగా ఉంచుతుంది. కళ్ల కింద నల్లటి వలయాలు తగ్గించడంలో కూడా రోజ్ వాటర్ ఉపయోగకరంగా ఉంటుంది. కాటన్‌ను రోజ్ వాటర్‌లో ముంచి కళ్ల కింద మృదువుగా రాసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ఇందులో ఉన్న యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటలను తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు సంరక్షణలో కూడా రోజ్ వాటర్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సహజ కండిషనర్‌లా పనిచేసి జుట్టుకు తేమను అందిస్తుంది. చుండ్రును తగ్గించడంలో, తల చర్మంపై దురదను తగ్గించడంలో, జుట్టుకు మెరుపు తీసుకురావడంలో ఉపయోగపడుతుంది. షాంపూ లేదా కండిషనర్‌లో కొన్ని చుక్కలు కలిపి వాడినా, గులాబీ రేకల పేస్ట్‌ను తలకు రాసి కడిగినా మంచి ఫలితాలు పొందవచ్చు. మొత్తంగా రోజ్ వాటర్ సహజమైన, సురక్షితమైన సౌందర్య సంరక్షణ మార్గంగా నిలుస్తోంది.

## ప్రాణాయామం శక్తి శ్వాసతోనే ఆరోగ్యానికి సంపూర్ణ మార్గం



**డెస్క్,** ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా, ముఖ్యంగా ప్రాణాయామం ప్రాముఖ్యత మరింత పెరిగింది. చాలా మంది యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే అనుకుంటారు. కానీ ప్రాణాయామం అనే శ్వాస సాధన యోగాలో అత్యంత కీలక భాగంగా ఉంటుంది. మన శరీరంలో ఉన్న ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాల సమన్వయానికి ప్రాణాయామం సహాయపడుతుంది. ఇవి శరీరంలోని జీవక్రియలు, జీర్ణక్రియ, రక్త ప్రసరణ, నరాల వ్యవస్థ, విసర్జన వంటి ముఖ్య ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడతాయి. ప్రాణాయామం హృదయ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. లోతైన శ్వాస తీసుకోవడం ద్వారా పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమై శరీరం ప్రశాంత స్థితికి చేరుతుంది. దీని వల్ల రక్తపోటు, గుండె స్పందన రేటు నియంత్రణలో ఉండి గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. అదేవిధంగా ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడి శరీరానికి తగినంత ఆక్సిజన్ అందుతుంది. శ్వాసకోశ వ్యవస్థ బలపడటంతో ఆయాసం, ఉబ్బసం వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. జీర్ణక్రియలో కూడా ప్రాణాయామం కీలకంగా పనిచేస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస ద్వారా వేగస్ నరం ఉత్తేజితమై జీర్ణ అవయవాలకు రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీని వల్ల గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే శరీరంలో పోషకాలు సరిగా శోషించబడటానికి కూడా ఇది సహాయపడుతుంది. ప్రాణాయామం క్రమం తప్పకుండా చేయడం వల్ల శరీరంలోని శక్తి స్థాయిలు పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. మానసిక ఆరోగ్య పరంగా కూడా ప్రాణాయామం గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరచి మెదడుకు ఆక్సిజన్ సరఫరాను పెంచుతాయి. దీని వల్ల ఆందోళన, ఒత్తిడి తగ్గి మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకునే సామర్థ్యం మెరుగుపడతాయి. విద్యార్థులు, ఉద్యోగస్తులు రోజువారీ జీవితంలో మెరుగైన పనితీరును కనబరచడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ప్రాణాయామం నిద్ర నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది. అనులోమ-విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ స్థాయిలను సమతుల్యం చేసి గాఢ నిద్రకు దోహదపడతాయి. నిద్రలేమి, రాత్రి భయాలు వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాకుండా రక్తంలో గ్లూకోజ్ స్థాయిల నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచి శరీరం చక్కెరను సమర్థవంతంగా వినియోగించుకునేలా చేస్తుంది. రోగనిరోధక శక్తి పెంపులో కూడా ప్రాణాయామం ప్రభావవంతంగా ఉంటుంది. లోతైన శ్వాస ద్వారా శరీరానికి అందే ఆక్సిజన్ వల్ల రక్తప్రసరణ మెరుగుపడి తెల్ల రక్త కణాలు వేగంగా శరీరమంతా విస్తరిస్తాయి. దీని వల్ల శరీరం వ్యాధికారక క్రిములతో సమర్థంగా పోరాడగలదు. తరచూ జలుబు, దగ్గు వంటి సమస్యలు వచ్చే వారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. అయితే ప్రాణాయామాన్ని సరైన విధానంలో, క్రమం తప్పకుండా చేయడం చాలా ముఖ్యం. తొలిసారి చేసే వారు నిపుణుల మార్గదర్శకత్వంలో నేర్చుకోవడం మంచిది. ఉదయం స్వచ్ఛమైన గాలిలో, ప్రశాంత వాతావరణంలో ప్రాణాయామం చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుంది. అతిగా చేయడం లేదా తప్పుగా చేయడం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి శరీర స్థితిని బట్టి మెల్లగా ప్రారంభించి క్రమంగా పెంచుకోవాలి. మొత్తం మీద ప్రాణాయామం శ్వాస సాధన మాత్రమే కాకుండా, సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శిగా నిలుస్తుంది.

## చిన్నపిల్లల్లో పోషక లోపాలు...



**డెస్క్,** చిన్నపిల్లల ఆరోగ్యం పూర్తిగా వారి పోషణపై ఆధారపడి ఉంటుంది. సరైన ఆహారం అందకపోవడం లేదా ముఖ్యమైన పోషకాల లోపం ఏర్పడటం వల్ల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి ప్రభావితమవుతుంది. ముఖ్యంగా ఇనుము, కాల్షియం లోపాలు పిల్లల్లో ఎక్కువగా కనిపించే సమస్యలు. ఇవి ప్రారంభంలో స్పష్టంగా కనిపించకపోయినా, తరువాత తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఇనుము లోపం వల్ల రక్తంలో హేమోగ్లోబిన్ స్థాయిలు తగ్గిపోతాయి. దాంతో పిల్లలు అలసటగా ఉండడం, ముఖం కాంతి తగ్గడం, ఆకలి లేకపోవడం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తహీనతకు ఇది ప్రధాన కారణంగా మారుతుంది. ఇనుము శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ఈ లోపాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. కాల్షియం లోపం ఎముకలు, దంతాల అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. పిల్లల్లో ఎముకలు బలహీనపడటం, దంతాలు ఆలస్యంగా రావడం, కండరాల బలహీనత, తరచుగా కిందపడటం వంటి లక్షణాలు కనిపించవచ్చు. విటమిన్ డి సహకారం లేకుండా కాల్షియం శరీరంలో సరిగ్గా శోషించబడదు. కాబట్టి పిల్లలను ఉదయం సూర్యకిరణాల్లో కొద్దిసేపు ఆడించటం కూడా అవసరం. ఈ లోపాలను నివారించేందుకు సమతుల్య ఆహారం అత్యంత ముఖ్యమైనది. ఆకుకూరలు, పప్పులు, ధాన్యాలు, బెల్లం, ఖర్జూరాలు, పండ్లు వంటి ఇనుము అధికంగా ఉండే ఆహారాలు ఇవ్వాలి. అలాగే పాలు, పెరుగు, నువ్వులు, బాదం వంటి కాల్షియం పదార్థాలు ఆహారంలో భాగం చేయాలి. జంక్ ఫుడ్‌ను తగ్గించి, అవసరమైతే వైద్యుల సలహాతో మాత్రమే సప్లిమెంట్లు ఇవ్వాలి. సరైన సంరక్షణ, ఆహార అలవాట్ల ద్వారా పిల్లలను ఆరోగ్యవంతంగా, బలంగా పెంచుకోవచ్చు.

# మార్చి 27న భారత్‌లోకి 'రెడ్‌మీ 15ఏ 5జీ' ఎంట్రీ




**న్యూఢిల్లీ,** చైనా టెక్ దిగ్గజం షియోమీ సబ్-బ్రాండ్ రెడ్‌మీ భారత మార్కెట్లో మరో బడ్జెట్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయడానికి సిద్ధమైంది. 'ఏ' సిరీస్‌లో భాగంగా 'రెడ్‌మీ 15ఏ 5జీ' స్మార్ట్‌ఫోన్‌ను మార్చి 27న అధికారికంగా లాంచ్ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. తక్కువ ధరలో అధునాతన ఫీచర్లను కోరుకునే వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని ఈ ఫోన్‌ను రూపొందించారు. ఈ స్మార్ట్‌ఫోన్ ముఖ్యంగా డిస్‌ప్లే, బ్యాటరీ విభాగాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన డిస్‌ప్లేను అందిస్తున్నారు. దీని వల్ల గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ సమయంలో స్మూత్ అనుభవం లభిస్తుంది. బ్యాటరీ పరంగా ఈ ఫోన్ భారీ సామర్థ్యంతో రానుంది. 6300 ఎంఏహెచ్ బ్యాటరీతో ఒకసారి ఛార్జ్ చేస్తే ఎక్కువసేపు ఉపయోగించుకునే వీలుంటుంది. వేగవంతమైన పనితీరు కోసం ఆక్టా-కోర్ 5జీ చిప్‌సెట్‌ను అందించనున్నారు. దీంతో మల్టీటాస్కింగ్, ఇంటర్నెట్ స్పీడ్ మెరుగ్గా ఉంటుంది. ఫోటోగ్రఫీ విషయానికి వస్తే, వెనుక భాగంలో డ్యూయల్ కెమెరా సెటప్ ఉండగా, 32 మెగాపిక్సెల్ ఏఐ ప్రైమరీ కెమెరా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ ఫీచర్లు బడ్జెట్ సెగ్మెంట్‌లో ఈ ఫోన్‌కు మంచి పోటీని తీసుకురావచ్చని నిపుణులు భావిస్తున్నారు. గతంలో విడుదలైన 'రెడ్‌మీ 15 5జీ' మోడల్‌తో పోలిస్తే ఈ కొత్త వేరియంట్‌లో కొన్ని కీలక మార్పులు ఉండనున్నాయి. గత మోడల్ సుమారు రూ.14,999 ప్రారంభ ధరలో లభించగా, కొత్త ఫోన్ కూడా అదే శ్రేణిలో ఉండే అవకాశం ఉంది. మొత్తానికి, తక్కువ ధరలో 5జీ సదుపాయం, భారీ బ్యాటరీ, మంచి డిస్‌ప్లే వంటి ఫీచర్లతో 'రెడ్‌మీ 15ఏ 5జీ' మార్కెట్లో గట్టి పోటీ ఇవ్వనుందని అంచనా. మార్చి 27న లాంచ్ తర్వాత దీని పూర్తి ధర, అందుబాటు వివరాలు అధికారికంగా వెల్లడికానున్నాయి.

# కుప్పకూలిన రూపాయి 93 దాటి చారిత్రక కనిష్టానికి




**హైదరాబాద్,** అంతర్జాతీయ ఆర్థిక పరిణామాల ప్రభావంతో భారత రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి చరిత్రలోనే కనిష్ఠ స్థాయికి పడిపోవడం మార్కెట్లలో ఆందోళన కలిగిస్తోంది. శుక్రవారం ట్రేడింగ్‌లో రూపాయి విలువ ఒకేసారి 0.55 శాతం పడిపోయి డాలర్‌కు 93.12 వద్ద కొనసాగింది. బుధవారం నమోదైన 92.63 స్థాయిని కూడా ఇది దాటి కొత్త రికార్డు కనిష్ఠాన్ని నమోదు చేసింది. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచ సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు రూపాయి పతనానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరగడం వల్ల దిగుమతి భారం అధికమై రూపాయిపై ఒత్తిడి పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి మరింత బలహీనపడుతోంది. ప్రస్తుతం డాలర్-రూపాయి మారకం 92.8 స్థాయికి పైగా ట్రేడ్ అవుతుండడం మార్కెట్‌లో కొనసాగుతున్న ఒత్తిడిని స్పష్టంగా చూపిస్తోంది. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి రూపాయి విలువ దాదాపు 2 శాతం వరకు క్షీణించడం గమనార్హం. ఇక మరోవైపు రూపాయి పతనం జరిగినప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్లు మాత్రం పుంజుకున్నాయి. సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా లాభపడగా, నిఫ్టీ దాదాపు 300 పాయింట్లు ఎగసింది. అయినప్పటికీ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మాత్రం అమ్మకాల వైపు మొగ్గు చూపుతున్నారు. గురువారం ఒక్కరోజే వారు రూ.7,558 కోట్లకు పైగా ఈక్విటీలను విక్రయించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఇరాన్‌పై ఆంక్షలు సడలించే అవకాశాలపై అమెరికా నుంచి సంకేతాలు రావడంతో ధరలు తగ్గాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 104.96 డాలర్లకు పడిపోగా, యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ ధర 92.47 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. అయినప్పటికీ గత కొన్ని వారాల్లో చమురు ధరలు గణనీయంగా పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి కొనసాగుతోంది. మొత్తానికి, రూపాయి విలువ పతనం దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. దిగుమతులు ఖరీదవడం, ద్రవ్యోల్బణం పెరగడం వంటి పరిణామాలు ముందున్న రోజుల్లో ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# భారీగా తగ్గిన నాట్కో వెయిట్ లాస్ మందుల ధరలు




**హైదరాబాద్,** అధిక బరువు సమస్యతో బాధపడుతున్న వారికి ఔషధ రంగంలో ప్రముఖ సంస్థ నాట్కో ఫార్మా భారీ ఊరటనిచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన వెయిట్ లాస్ ఔషధానికి సంబంధించిన పేటెంట్ గడువు ముగియడంతో, అదే ఔషధాన్ని తక్కువ ధరలో భారత మార్కెట్లో అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో ఇప్పటివరకు ఖరీదైన చికిత్సగా భావించిన బరువు తగ్గించే మందులు ఇప్పుడు సాధారణ ప్రజలకు కూడా అందుబాటులోకి రావడం విశేషంగా మారింది. ఈ కొత్త ఔషధంలో ప్రధానంగా ఉపయోగిస్తున్న 'సెమాగ్లుటైడ్' అనే ఔషధ పదార్థం, శరీరంలోని ఆకలి నియంత్రణను ప్రభావితం చేస్తూ బరువు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఔషధం అంతర్జాతీయంగా మంచి ఫలితాలు ఇవ్వడంతో విస్తృతంగా వినియోగంలోకి వచ్చింది. అయితే, ఇప్పటివరకు దీని ధరలు చాలా ఎక్కువగా ఉండటం వల్ల సాధారణ ప్రజలకు అందుబాటులో లేకపోయాయి. ఈ నేపథ్యంలో నాట్కో ఫార్మా 'సెమనాట్', 'సెమాఫుల్' అనే కొత్త బ్రాండ్లతో ఈ మందులను విడుదల చేసింది. ఒక్క డోస్ ధరను కేవలం రూ.1,290గా నిర్ణయించడం ద్వారా మార్కెట్లో సంచలనానికి తెరలేపింది. ఇది ప్రస్తుత బ్రాండెడ్ మందుల ధరతో పోలిస్తే సుమారు 90 శాతం తక్కువ కావడం గమనార్హం. దీంతో బరువు తగ్గాలనుకునే వారికి ఇది పెద్ద ఉపశమనం కలిగించే అంశంగా మారింది. ప్రస్తుతం ఈ ఔషధాలు వయల్స్ రూపంలో అందుబాటులో ఉండగా, రానున్న ఏప్రిల్ నెల నుంచి పెన్ డివైస్ రూపంలో కూడా విడుదల చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీని ద్వారా వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన విధంగా మందులను ఉపయోగించే అవకాశం లభించనుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ తరహా మందులు బరువు తగ్గడంలో సహాయపడినప్పటికీ, వైద్యుల సూచనల మేరకే ఉపయోగించాలి. సరైన ఆహార నియమాలు, వ్యాయామం వంటి జీవనశైలిలో మార్పులు కూడా అనుసరించినప్పుడే దీర్ఘకాలిక ఫలితాలు సాధ్యమవుతాయని వారు సూచిస్తున్నారు. మొత్తానికి, నాట్కో ఫార్మా తీసుకున్న ఈ నిర్ణయం భారత ఔషధ రంగంలో కీలక మార్పుకు దారితీయడంతో పాటు, అధిక బరువు సమస్యతో బాధపడుతున్న లక్షలాది మందికి ఆశాకిరణంగా నిలిచింది.

# కొత్త ఫోన్లలో ఆధార్ యాప్ తప్పనిసరి అవుతుందా?




**హైదరాబాద్,** దేశంలో డిజిటల్ సేవలను మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇకపై విడుదలయ్యే కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో ఆధార్ యాప్ ముందుగానే ఇన్‌స్టాల్ చేసి ఉండేలా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలతో చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. దేశంలో ఇప్పటికే వంద కోట్లకు పైగా ప్రజలు ఆధార్ నమోదు చేసుకున్నారు. బ్యాంకింగ్, టెలికాం, ప్రభుత్వ సేవలు, విమానాశ్రయ సదుపాయాలు వంటి అనేక రంగాల్లో ఆధార్ వినియోగం విస్తృతమవుతోంది. ఈ నేపథ్యంలో వినియోగదారులు యాప్‌ను విడిగా డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేకుండా, ఫోన్‌లోనే ముందుగా అందుబాటులో ఉంచాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై యూఐడీఏఐ సూచనల మేరకు ఐటీ శాఖ స్మార్ట్‌ఫోన్ కంపెనీలతో చర్చలు ప్రారంభించింది. జనవరి నెలలోనే ఈ ప్రణాళికను ప్రభుత్వం అంతర్గతంగా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. క్యాలెండర్, గడియారం వంటి ప్రీ-లోడ్ యాప్‌ల మాదిరిగానే ఆధార్ యాప్ కూడా ఉండాలని కేంద్రం భావిస్తోంది. అయితే ఈ నిర్ణయంపై ప్రముఖ టెక్ సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఆపిల్, శాంసంగ్, అలాగే గూగుల్ వంటి కంపెనీలు వినియోగదారుల గోప్యత, భద్రత అంశాలను ప్రస్తావిస్తూ ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఉన్నట్లు సమాచారం. ప్రతి దేశానికి వేర్వేరు ఫోన్ల మోడళ్లను తయారు చేయాల్సి రావడం వల్ల వ్యాపారపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని కూడా వారు అంటున్నారు. గతంలో కూడా సంచార్ సాథీ యాప్ను ఇదే విధంగా ఫోన్లలో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు అదే తరహాలో ఆధార్ యాప్ అంశం కూడా చర్చకు దారితీసింది. మొత్తానికి, వినియోగదారులకు సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటున్నప్పటికీ, గోప్యతా సమస్యలు, టెక్నాలజీ కంపెనీల అభ్యంతరాలు ఈ అంశాన్ని వివాదాస్పదంగా మార్చే అవకాశం కనిపిస్తోంది. భవిష్యత్తులో ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

## 'ధురంధర్ 2' రికార్డుల వర్షం....



**హైదరాబాద్** మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2' విడుదలైన తొలి రోజే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. రణ్‌వీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ చిత్రం ప్రీమియర్ షోల నుంచే రికార్డు స్థాయి వసూళ్లను నమోదు చేసింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రీమియర్ షోల ద్వారానే ఈ సినిమా ఇండియాలో సుమారు నలభై మూడు కోట్ల రూపాయల నెట్ వసూళ్లు సాధించింది. దీంతో ప్రీమియర్ షోల ద్వారా అత్యధిక వసూళు సాధించిన భారతీయ సినిమాగా ఇది కొత్త రికార్డు సృష్టించింది. విడుదలైన తొలి రోజే దేశవ్యాప్తంగా భారీ ఓపెనింగ్స్ దక్కించుకున్న ఈ చిత్రం, ఫస్ట్ డే ముగిసే సరికి సుమారు నూర నలభై ఆరు కోట్ల రూపాయల నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఫస్ట్ డేలోనే నూరు కోట్ల మార్క్ దాటిన తొలి హిందీ సినిమాగా ఇది చరిత్ర సృష్టించింది. ఇందులో హిందీ వెర్షన్ నుంచే నూర మూడు కోట్లకు పైగా వసూళ్లు రావడం విశేషం. ఈ రికార్డులతో జవాన్, పఠాన్, యానిమల్ వంటి భారీ ఓపెనింగ్ సినిమాల రికార్డులను అధిగమించింది. అంతేకాకుండా ఆల్ ఇండియా స్థాయిలో బాహుబలి రెండో భాగం, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాల ఫస్ట్ డే వసూళ్లను కూడా దాటేసింది. అన్ని భాషల్లో కలిపి చూస్తే పుష్ప రెండో భాగం తర్వాత దేశంలోనే రెండో అతిపెద్ద ఓపెనింగ్ సాధించిన సినిమాగా నిలిచింది. హిందీతో పాటు దక్షిణాది భాషల్లో కూడా ఈ చిత్రం మంచి స్పందన అందుకుంటోంది. తెలుగు వెర్షన్ రెండు కోట్లకు పైగా వసూళ్లు సాధించగా, తమిళంలో కూడా మంచి రెస్పాన్స్ లభిస్తోంది. అన్ని ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ ఎనర్జీ, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆర్ మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి ప్రముఖ నటుల నటన సినిమాకు మరింత బలం చేకూర్చింది. మొత్తానికి, తొలి రోజే భారీ రికార్డులు నమోదు చేసిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద మరికొన్ని రోజులు సునామీ సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## గద్దర్ అవార్డ్సులో చిరు వ్యాఖ్యలు




**హైదరాబాద్,** ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కళాకారులను గౌరవించే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ అవార్డ్స్ వేడుక మార్చి 19న ఉగాది సందర్భంగా హైటెక్స్‌లో ఘనంగా జరిగింది. 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి సినీ, రాజకీయ ప్రముఖులు, అనేక మంది ప్రముఖులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ గౌరవాన్ని అందుకున్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం చిరంజీవి మాట్లాడుతూ, కళాకారులు ఎక్కడ గౌరవించబడతారో ఆ రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఆ భావాన్ని అర్థం చేసుకుని నిలిచిపోయిన అవార్డులకు పునర్జీవం పోసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరో తెలుగు రాష్ట్రంపై కూడా ఆయన స్పందించారు. సినిమాల పట్ల, కళాకారుల పట్ల ప్రోత్సాహం విషయంలో కొంత వెనుకంజలో ఉందని పేర్కొన్నారు. సినిమాలకు దగ్గరగా ఉండే నాయకత్వం మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. అలాంటి ప్రోత్సాహం ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీశాయి. సినీ రంగానికి ప్రభుత్వ మద్దతు ఎంత ముఖ్యమో మరోసారి ఆయన గుర్తు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గద్దర్ ఫిలిం అవార్డ్స్ మళ్లీ వైభవంగా ప్రారంభమవడం సినీ పరిశ్రమలో ఆనందాన్ని నింపింది.

## ప్రపంచకప్ లక్ష్యంగా జట్టు సిద్ధం



**న్యూఢిల్లీ,** వన్డే ప్రపంచకప్ 2027ను లక్ష్యంగా పెట్టుకుని భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పటినుంచే సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. జట్టు ఎంపిక, ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రదర్శన వంటి అంశాలను నిశితంగా పరిశీలిస్తూ సుమారు ఇరవై మంది ఆటగాళ్లతో ప్రాబబుల్స్ జాబితాను సిద్ధం చేసే పనిలో ఉంది. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్ నాయకత్వం, అలాగే సీనియర్ ఆటగాళ్ల భవిష్యత్తు కూడా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వన్డే, టెస్ట్ జట్లకు గిల్ నాయకత్వం వహిస్తున్నప్పటికీ, అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. విదేశీ పర్యటనల్లో పరాజయాలు, స్వదేశంలో ఎదురైన కొన్ని ఓటములు ఎంపికదారుల ఆలోచనలను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో జట్టును మరింత బలోపేతం చేసే దిశగా బోర్డు దృష్టి సారించింది. ఇక ఐపీఎల్ 2026 సీజన్ కీలకంగా మారింది. సెలక్షన్ కమిటీ సభ్యులు మ్యాచ్‌లను ప్రత్యక్షంగా, టెలివిజన్ ద్వారా వీక్షిస్తూ ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. ముఖ్యంగా యువ ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా జట్టులో చోటు కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రాబబుల్స్ జాబితాలో గిల్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ఉండే అవకాశముంది. కొత్త ప్రయోగాల కంటే స్థిరమైన జట్టుతోనే ముందుకు వెళ్లాలనే దృక్పథం కనిపిస్తోంది. టెస్ట్ క్రికెట్ విషయంలో కూడా పెద్దగా ప్రయోగాలు చేయకుండా ప్రధాన బౌలర్లను కొనసాగించే ఆలోచనలో బోర్డు ఉంది. ఇక సీనియర్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భవిష్యత్తు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఇతర ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన ఈ ఇద్దరూ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఇటీవల ప్రదర్శన స్థిరంగా ఉన్నప్పటికీ, ప్రతి మ్యాచ్ వారి కెరీర్‌కు కీలకంగా మారుతోంది. ప్రపంచకప్ జట్టులో వీరికి స్థానం దక్కుతుందా లేదా అన్నది ఎంపికదారుల నిర్ణయంపై ఆధారపడి ఉంది. మరోవైపు జూన్‌లో ఆఫ్ఘానిస్థాన్‌తో జరగనున్న సిరీస్ కూడా కీలకంగా మారనుంది. ఆ సిరీస్‌లో ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా ప్రపంచకప్ జట్టుపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా అనుభవం, యువత కలయికతో బలమైన జట్టును తయారు చేసి 2027 ప్రపంచకప్‌ను సాధించాలనే లక్ష్యంతో భారత జట్టు ముందుకు సాగుతోంది.

## అంతర్జాతీయ మ్యాచ్ లేకుండానే ఐపీఎల్ ట్రోఫీ..




**హైదరాబాద్,** ఐపీఎల్ చరిత్రలో ఎన్నో విశేషాలు ఉన్నప్పటికీ, అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడకుండానే జట్టును ఛాంపియన్‌గా నిలిపిన కెప్టెన్ల కథ ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ అరుదైన ఘనత సాధించిన ఇద్దరు ఆటగాళ్లు షేన్ వార్న్ మరియు రజత్ పటిదార్. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు వీరి విజయ గాథ మరోసారి చర్చనీయాంశంగా మారింది. 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో షేన్ వార్న్ నాయకత్వంలో రాజస్థాన్ జట్టు అంచనాలను మించి ప్రదర్శన చేసింది. అనుభవజ్ఞుల కంటే యువ ఆటగాళ్లతో కూడిన ఆ జట్టును సమర్థంగా నడిపించిన వార్న్, ఫైనల్లో చెన్నై జట్టును ఓడించి టైటిల్ అందించాడు. అతని వ్యూహాలు, మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకునే తీరు ఆ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఆ సీజన్ విజయంతో వార్న్ కెప్టెన్సీకి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. ఇక చాలా కాలం తర్వాత అదే రికార్డును తిరగరాసిన ఆటగాడు రజత్ పటిదార్. టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడకుండానే ఐపీఎల్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి, 2025లో బెంగళూరు జట్టును చాంపియన్‌గా నిలిపాడు. ఫైనల్లో పంజాబ్ జట్టుపై ఉత్కంఠభరిత విజయం సాధించి, ఎన్నేళ్ల నిరీక్షణకు తెరదించాడు. అతని నాయకత్వంలో జట్టు సమిష్టిగా రాణించడం విశేషం. ఈ ఇద్దరు ఆటగాళ్లు టీ20 అంతర్జాతీయాల్లో అవకాశాలు పొందకపోయినా, ఇతర ఫార్మాట్లలో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ముఖ్యంగా షేన్ వార్న్ టెస్ట్, వన్డేల్లో గొప్ప రికార్డులు సృష్టించగా, రజత్ పటిదార్ కూడా దేశీయ స్థాయిలో, అంతర్జాతీయ వేదికపై తన సామర్థ్యాన్ని చూపిస్తున్నాడు. ఈ ఘటన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. అంతర్జాతీయ అనుభవం ఒక్కటే విజయానికి ప్రమాణం కాదని, సరైన నాయకత్వం, ధైర్యం, వ్యూహాలు ఉంటే ఏ జట్టునైనా విజయం వైపు నడిపించవచ్చని ఈ ఇద్దరి కథ స్పష్టంగా చూపిస్తోంది. ఐపీఎల్ 2026లో కూడా ఇలాంటి కొత్త చరిత్రలు సృష్టించబడతాయా అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com